వైభవంగా లక్ష్మీనర్సింహుడి కల్యాణోత్సవ సేవ

కల్యాణోత్సవ సేవను నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, సెప్టెంబర్4: యాదగిరిగుట్ట శ్రీల క్ష్మీనర్సింహస్వామివారి ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్ల కల్యాణోత్సవ సేవ బుధవారం వైభవంగా జరిగింది. ఉదయం స్వామి, అమ్మవార్ల దివ్య మనోహరంగా అలంకరించి గజవాహనంపై ఊరేగించారు. తెల్లవారు జామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వయంభూ నర్సింహస్వామిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి, ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం చేపట్టారు. శ్రీస్వామివారి అర్చనల అనంతరం భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖ మండపంలో ఉత్సవమూర్తుల పాదాల వద్ద 108 బంగారు పుష్పాల ఉంచి అష్టోత్తర నామాలు పఠిస్తూ అర్చించారు. మొదటి ప్రాకార మండపంలో స్వామి, అమ్మవార్లకు నిత్య తిరుకల్యాణోత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. ప్రధానాలయ వెలుపల ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపారు. కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వెంచేపు చేసి కల్యాణతంతును చేపట్టారు. లక్ష్మీసమేతుడైన నారసింహుడిని ఆరాధిస్తూ సుమారు గంటన్నరకు పైగా నిత్య తిరు కల్యాణ తంతును జరిపారు. ప్రధానాలయ సాయంత్రం వేళలో శ్రీస్వామివారికి తిరువీధిసేవ, దర్బార్‌సేవ చేపట్టారు. అలాగే పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు అత్యంత వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి. సుమారు 7 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. అన్ని విభాగాలను కలుపుకుని స్వామివారి ఖాజానాకు రూ. రూ. 11,31,576 ఆదాయం సమకూరిందని ఆలయ అనువంశికధర్మకర్త బి. నరసింహమూర్తి, ఈఓ భాస్కర్‌రావు తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

లబ్ధిదారుడికి ఎల్ఓసీ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 4 : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని జిబ్లక్‌పల్లి గ్రామానికి చెందిన మీసాల జంగమ్మకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.1.50 లక్షల ఎల్ఓసీ పత్రాన్ని బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, మాజీ సర్పంచ్ చిన్న లచ్చి లింగస్వామి, డీ సీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఆహార పదార్థాల నాణ్యతపై దృష్టి సారించాలి

- జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి

నందనం అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి

భువనగిరికలెక్టరేట్, సెప్టెంబర్ 4 : అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరా అయ్యే ఆహార పదార్థాల నాణ్యతపై దృష్టి సారించాలని జిల్లా సంక్షేమ అధికారి కృష్ణవేణి ఆదేశించారు.మండలంలోని నందనం, అనాజీపూర్‌అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలను ఉదయం 9 గంటలకల్లా తెరిచి సాయంత్రం నాలుగు గంటల వరకు గర్భిణులు, బాలింతలు, పిల్లలకు సేవలు అందించాలన్నారు. అంగన్‌వాడీలకు సరఫరా చేసిన ఆహార పదార్థాలు పాలు, గుడ్లు, పప్పు, బాలామృతం మొదలైనవి నాణ్యమైనవి మాత్రమే చెక్ చేసుకున్న తర్వాత బయో మెట్రిక్ వేసి సప్లయర్ నుంచి తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తదితరులున్నారు.

వరద నీటిలో మునిగి వృద్ధురాలు మృతి

బోడ ఐలమ్మ (ఫైల్)

అడ్డగూడూరు, సెప్టెంబర్ 4: మండలంలోని మానాయికుంట గ్రామంలో మంగళవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరద నీటిలో మునిగి వృద్ధురాలు మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మానాయికుంటకు చెందిన బోడ ఐలమ్మ(80) బుధవారం తెల్లవారు జామున కాలకృత్యాలకు వెళ్లి జారి ఇంటి ముందు ఉన్న వరదలో మునిగి అక్కడికక్కడే మృతి చెందింది. గ్రామంలో కొత్తగా నిర్మించిన కల్వర్టు వద్ద పెద్ద మట్టి దిబ్బలు చదును చేయకపోవడంతో వర్షపు నీటి ఇండ్లలోకి వస్తున్నట్లు తెలిపారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ ంలో వరద ప్రవాహాన్ని మండల ప్రత్యేకాధికారి కృష్ణ, తాసీల్దార్ శేషగిరిరావు పరిశీలించారు. కాగా ఐలమ్మ మృతదేహాన్ని ఎమ్మెల్యే మందుల సామేల్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5000 నగదును అందజేశారు.

గణేశ్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి

తుర్కపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ రమేశ్‌కుమార్

తుర్కపల్లి,సెప్టెంబర్ 4 : గణేశ్ ఉత్సవాలను ప్రజలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ రమేశ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. గ్రామాల్లో గణేశ్ మండపాలను దృఢంగా నిర్మించి కరెంట్ షాక్ తగులకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. గణేశ్ ఉత్సవ నిర్వాహకులు ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులు ఉంటే 100కు డయల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల్‌రావు, ఎస్ఐ సఫియోద్దీన్, పోలీస్ సిబ్బంది, గణేశ్ ఉత్సవ నిర్వాహకులు పాల్గొన్నారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి: సీఐ

చౌటుప్పల్ : గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని సీఐ మన్మథకుమార్ సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మండపాల నిర్వాహకులు ఇందుకు సహకరించాలన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తేవాలన్నారు. మండపాల వివరాలను తప్పనిసరిగా అన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

భువనగిరిలో బాంబ్ స్క్వాడ్ తనిఖీలు

భువనగిరి అర్బన్ :వినాయక చౌవితి సందర్భంగా భువనగిరిలో బుధవారం బాంబ్ స్క్వాడ్ తనిఖీలు చేశారు. ఉత్సవాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు స్క్వాడ్ తనఖీలు చేపట్టారు. పట్టణంలోని బహిరంగ ప్రదేశాల్లో, బస్టాండ్, రైల్వే స్టేషన్, రైతుబజార్లలో డాగ్‌స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు.

'ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి'

కొరటికల్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

ఆత్మకూరు(ఎం),సెప్టెంబర్ 4: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మండలంలోని కోరటికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం దడిపల్లి వెంకన్న అన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో విద్యార్థుల చేత వివిధ రకాల మొక్కలు నాటించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, శ్రీనివాసాచారి, అనురాధ, వెంకటేశం పాల్గొన్నారు.

మోత్కూరులో ప్రధాన రోడ్డు పనులను పూర్తి చేయాలి

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్
- రూ.5.60 కోట్ల రోడ్డు పనులకు శంకుస్థాపన


మోత్కూరు: సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేస్తున్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్.

మోత్కూరు, సెప్టెంబర్4: మోత్కూరు మున్సిపాలిటీలోని ప్రధాన రోడ్డు పనులన్నీ దసరా నాటికిపూర్తి చేయాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ సూచించారు. మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు వీధుల్లో రూ.5.60 కోట్ల నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్ల, డ్రైనేజీ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మున్సిపాలిటీ ప్రధాన రోడ్డు అధ్వానంగా మారిందని, కాలి నడకన కూడా ప్రజలు నడవలేని దుస్థితి ఉందన్నారు. బస్సుల్లో రాకపోకలను సాగిస్తున్న ప్రయాణికులు ఎగుడు దిగుడు రోడ్ల వల్ల తిట్టుకుంటున్నారని వాపోయారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు ఉన్నప్పటికీ పనులు సకాలంలో పూర్తి చేయడంలో అలసత్వంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇంజినీరింగ్ అధికారులు ఏ రోజుకారోజు పర్యవేక్షణ చేసి పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం చేసిన పనులన్నీ డిసెంబర్ నాటికి పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు.అంతకు ముందు పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఇండియన్ రెడ్ క్రాస్, టీఎస్ యూటీఎఫ్ సంయుక్త నిర్వాహణలో మెగా రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ డీఈ మనోహర్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఆయా శాఖల అధికారులు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మందుల సామేల్‌కు కాలనీ వాసులు వినతి పత్రం అంద చేశారు. కార్యక్రమంలో మందుల సురేష్, మెంట నర్సింహ్మ, కూరెళ్ల అంజయ్య, సంకిశాల అనిల్ కూరెళ్ల నవీన్ పాల్గొన్నారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి కోలుకోవాలని పాదయాత్ర

పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 4 : బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కోరుతూ జిట్టా అభిమానుల ఆధ్వర్యంలో పోచంపల్లి మార్కండేశ్వర స్వామి ఆలయం నుంచి పడమటిసోమారం లింగ బసవేశ్వర ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. స్థానిక మార్కండేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పాదయాత్ర కార్యక్రమాన్ని ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిట్టా బాలక్రిష్ణారెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని కోరారు. పాదయాత్రలో జిట్టా అభిమానులు కొమ్ము భానుచందర్, మైసగోని వెంకటేశం, రామిడి యాదిరెడ్డి, బాలం రామకృష్ణ , గుర్రం సుధాకర్‌రెడ్డి, సత్యపాల్‌రెడ్డి, గంగాదేవి లింగస్వామి, ఆదిమూలం శ్యామ్, ముద్దం సత్యం, పగడాల మహేశ్, సతీశ్, ముసునూరి యాదగిరి, బృందంలో పాల్గొనగా కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాతుక లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాటి సుధాకర్‌రెడ్డి, నాయకులు నోముల మాధవరెడ్డి, చిలువేరు బాలనర్సింహ, గునిగంటి మల్లేశంగౌడ్, కర్ణాటి అంజమ్మ, ఆర్ల వెంకటేశం, చిక్క కృష్ణ, మేకల చొక్కారెడ్డి, నోముల ఉపేందర్‌రెడ్డి, పల్లెకాడి బసవయ్య, తంతరపల్లి వెంకటేశం, కొమ్ము లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి అండగా ఉంటా

- బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్

ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్

భువనగిరికలెక్టరేట్, సెప్టెంబర్ 4 : గ్రామంలోని అనాథ కుటుంబాలకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తూ అండగా ఉంటానని బీఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తాజ్‌పూర్ గ్రామానికి చెందిన ఇమాంబీ అనా రోగ్యంతో మృతిచెందగా ఆమె కుటుంబ సభ్యులకు బుధవారం రూ.5వేలు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎండీ మహ్మద్, గ్రామస్తులు ఉన్నారు.

కమ్యూనిటీ భవనానికి కాంగ్రెస్ పార్టీ రంగు

రామలింగంపల్లి గ్రామంలో కమ్యూనిటీ భవనానికి వేసిన కాంగ్రెస్ పార్టీ రంగు

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 4 : మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో ఎంపీ గుత్తా సుఖేందర్‌రెడ్డి నిధులతో నిర్మించిన కమ్యూనిటీ భవనానికి కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రంగులు వేశారు. భవనంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. కమ్యూనిటీ భవనానికి పార్టీ రంగు వేయడం పట్ల పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజలు వాపోతున్నారు. ఈ విషయమై ఎంపీడీఓ రాపర్తి భాస్కర్‌గౌడ్‌ను ఫోన్‌లో సంప్రదించగా తర్వాత చూస్తాం ఎలక్షన్ పని మీద ఉన్నామని పేర్కొన్నారు.

నిరుద్యోగులను మోసం చేసిన బీజేపీ, కాంగ్రెస్ : సీపీఎం

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

యాదగిరిగుట్ట, సెప్టెంబర్4 : దేశంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చక మోసం చేస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో బుధవారం జరిగిన పార్టీ మూడో మహాసభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో బీజేపీ నిరుద్యోగుల భృతి కింద రూ. 5 వేలు ఇస్తామని ప్రకటించి మోసం చేసిందన్నారు. నిరుద్యోగులకు రూ.4 వేలు ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హామీని మర్చిపోయారని అన్నారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని ఇచ్చిన హామీపై మాట్లాడడం లేదన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రకటించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మంగ నర్సింహులు, బబ్బూరి పోశెట్టి,నూకల భాస్కర్‌రెడ్డి, లొడ్డ రాజు పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన

అడ్డగూడూరు :అజీంపేటలో పత్తి పంటలను పరిశీలిస్తున్న ఆలేరు ఏడీఏ పద్మావతి

అడ్డగూడూరు, సెప్టెంబర్ 4: మండలంలోని అజీంపేట గ్రామంలో పత్తి పంటను ఆలేరు ఏడీఏ పద్మావతి బుధవారం పరిశీలించారు. అధిక వర్షపాతాన్ని ఎలా అధిగమించాలో తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో అజీంపేట గ్రామ రైతు కుటంబ సభ్యుల నిర్ధారణను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణ మాఫీ కాని రైతులందరూ తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలపాలని,యాప్‌లో అప్‌లోడ్ చేయించుకోవాలని సూచించారు. ఆమె వెంట ఏఓ పాండురంగాచారి, ఏఈఓలు దయాకర్, నవనీత పాల్గొన్నారు.

బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా భిక్షపతి

చౌటుప్పల్, సెప్టెంబర్ 4 : బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా చౌటుప్పల్ మండలంలోని తంగడపల్లి గ్రామానికి చెందిన ఉబ్బు భిక్షపతి నియమితులయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ బుధవారం ఆయన నియామక పత్రాన్ని అందించారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఓపెన్ ఫోరం

మోత్కూరు, సెప్టెంబర్4 : మండలంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులపై గురువారం ఓపెన్ ఫోరం నిర్వహించనున్నట్లు ఏపీఓ కరుణాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 2023 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి31 వరకు జరిగిన పనులపై ఫోరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సామాజిక తనిఖీ బృందాలు పరిశీలించినట్లు వివరించారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

ఇంటర్‌లో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు

రాజాపేట, సెప్టెంబర్ 4 : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ బైపీసీ, ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో మిగిలిన ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్పాట్ అడ్మిషన్ కోసం ఈ నెల 6న ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు హాజరు కావాలని కోరారు. బైపీసీలో 10, ఎంపీసీలో 09 సీట్లు మిగిలి ఉన్నాయని, వివరాల కోసం ఫోన్ నంబర్ 9440147085సంప్రదించాలని కోరారు.

రుణమాఫీ కోసం దరఖాస్తు చేసుకోవాలి:ఏఓ

చౌటుప్పల్‌రూరల్, సెప్టెంబర్ 4 : రుణ మాఫీ కాని రైతులు తమ దరఖాస్తులను అందజేయాలని ఏఓ ముత్యాలు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 5న దేవలమ్మనాగారం, పీపల్‌పహాడ్, ఎనగంటితండా, ఎల్లంబావి, కొయ్యలగూడెం, 6న పంతంగి, గుండ్లబావి,ఆరెగూడెం,కాట్రేవు, 9న చిన్నకొండూరు, మసీదుగూడెం,10న పెద్దకొండూరు, మందోళ్లగూడెం,11న చౌటుప్పల్, 12న తంగడపల్లి, దామెర, చింతలగూడెం, 13న ఎల్లగిరి కైతాపురం 17న లక్కారం, ధర్మోజిగూడెం గ్రామ రైతు వేదికల వద్ద వ్యవసాయ అధికారులకు దరఖాస్తులు అందించాలని, కుటుంబ సభ్యులతో కేవైసీ చేయించుకోవాలని సూచించారు.

ఏరియా దవాఖానలో బైక్ చోరీ

భువనగిరి అర్బన్, సెప్టెంబర్ 4: పట్టణంలోని ఏరియా దవాఖానలో పార్కింగ్ చేసిన బైక్ చోరీకి గురైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏరియా దవాఖానలో 102 అంబులెన్స్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండీ.సమీర్ తన పల్సర్ బైక్ (టీఎస్ 30 డీ 2680)ను ఈనెల 2న ఏరియా దవాఖానలో 102 వాహనంపై డ్యూటీకి వచ్చి ఆవరణలోని ఓపీ విభాగం ఎదుట పార్కు చేశాడు. దాంతో బుధవారం బైక్ కోసం వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపారు.

స్నేహితురాలికి చేయూత

చౌటుప్పల్ రూరల్, సెప్టెంబర్ 4 : చౌటుప్పల్ మండలం చింతలగూడెం గ్రామానికి చెందిన 2012-13 పదోతరగతి బ్యాచ్‌కి చెందిన దొండ గీత తల్లి యాదమ్మ ఇటీవల మృతి చెందారు. దాంతో స్నేహితులంతా కలిసి రూ.13 పోగు చేసి బుధవారం గీతకు అందజేశారు. కార్యక్రమంలో సీహెచ్ ఉదయ్, ఎస్. శివ, టి.సాయి, ఆర్.మల్లేశ్, ఆర్.శ్రీకాంత్, శశిధర్,ప్రవీణ్ పాల్గొన్నారు.

ఫోన్ అప్పగింత

భువనగిరి కలెక్టరేట్, సెప్టెంబర్ 4 : బీబీ నగర్ మండలం రావిపహాడ్ గ్రామానికి చెందిన బానోతు శ్రీనివాస్ ఆగస్టు 29న భువనగిరికి వెళ్తూ అనాజీపురం వద్ద తన మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నాడు. బాధితుడు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఐఎంఈఐ నంబరు ఆధారంగా ఫోన్‌ను కనిపెట్టి ఎస్ఐ సంతోష్‌కుమార్ బుధవారం బాధితుడికి అప్పగించారు .

ఆర్థిక సాయం

రాజాపేట, సెప్టెంబర్ 4 :మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన మోత్కుపల్లి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న జై భీమ్ యూత్ అసోసియేషన్ సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు అందజేశారు. కార్యక్రమంలో మోత్కుపల్లి నవీన్‌కుమార్, భూపతి మహేశ్, బాలకిషన్, శ్రీకాంత్, యాదగిరి, నర్సింహులు, బాబు రావు, రాజు, సిద్దులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని వినతి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందిస్తున్న భూనిర్వాసితులు

చౌటుప్పల్, సెప్టెంబర్ 4 : ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్ మార్చాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ఆధ్వర్యంలో భూనిర్వాసితులు బుధవారం మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎండ్ల తరబడి వ్యసాయం నమ్ముకొని జీవిస్తున్న తాము భూములు కోల్పోతే రోడ్డున పడుతామని పేర్కొన్నారు. లేని యెడల భూమికి బదులు భూమి లేదా ప్రస్తుత బహిరంగ మార్కెట్ ప్రకారం పరిహారం చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకవేళ అలైన్‌మెంట్ మార్చకుంటే తగిన నష్టపరి హారం ఇప్పించేందుకు పోరాడుతానని ఆయన హామీ ఇచ్చారు. రైతులు ఎలాంటి ఇబ్బందులకు గురికావొద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బూరుగు కృష్ణారెడ్డి, బండారు నర్సింహ, చెన్నబోయిన వెంకటేశం, కొండె శ్రీశైలం, ఊడుగు రమేశ్ గౌడ్, బత్తుల దాసు, మునుకుంట్ల సత్యనారాయణ, చింతల ప్రభాకర్ రెడ్డి, గుండెబోయిన వేణు, జాల జంగయ్య, జాల బస్వయ్య, శ్రీకాంత్, సత్యనారాయణ, జంగయ్య, అంజయ్య, యాదయ్య ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి : జడ్పీ సీఈఓ శోభారాణి

మాట్లాడుతున్న జడ్పీ సీఈఓ ఎన్, శోభారాణి

భువనగిరికలెక్టరేట్, సెప్టెంబర్ 4 : గ్రామ అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని జడ్పీ సీఈఓ శోభారాణి అధికారులను ఆదేశించారు. జడ్పీస మావేశ మందిరంలో బుధవారం ఎంపీడీఓలతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈసంద ర్భంగా మండల అభివృద్ధి పనులపై మండల పరిషత్ ప్రత్యేక అధి కారుల విధి విధానాలపై, 15వ ఆర్థిక సంఘం నిధుల పర్య క్షణలపై అవగాహన కల్పించారు. మండల అభివృద్ధి పనుల పురోగతి, గ్రామీణ ఉపాధిహామీ పనులపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ టి.నాగిరెడ్డి, ప్రత్యేకాధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థిక పురోభివృద్ధి సాధించాలి

- అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి సురేశ్

శిక్షణలో మాట్లాడుతున్న అడిషనల్ డీఆర్డీఓ సురేశ్

భూదాన్‌పోచంపల్లి, సెప్టెంబర్ 4 : శిక్షణతో నైపుణ్యాన్ని పెంపొందించుకొని స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి సాధించాలని జిల్లా అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి జి . సురేశ్ అన్నారు. మండలంలోని దంతూరు గ్రామంలో ఉపాధి హామీ పథకంలో100 రోజుల పని పూర్తి చేసుకున్న కూలీల కుటుంబాల్లోనీ అర్హత అభ్యర్థులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఎస్‌బీఐ, ఆర్.ఎస్ .ఈ.టీ.ఐ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్) సౌజన్యంతో పాడిపశు పోషణ అంశంలో పది రోజుల శిక్షణ నిర్వహించారు . శిక్షణలో భాగంగా ఐదో రోజుకార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధి హామీలో వంద రోజులు పూర్తి చేసుకున్న కూలి కుటుంబాలకు ఉన్నతి కార్యక్రమం ద్వారా స్వయం ఉపాధి కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆర్ ఎస్ ఈటీ ఐ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్స్)డైరెక్టర్ రఘుపతి మాట్లాడుతూ ఈ శిక్షణ పూర్తయిన అభ్యర్థులకు ఎస్‌బీఐ, స్త్రీని ద్వారా రుణ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ గౌడ్, పశు వైద్యాధికారి చంద్రారెడ్డి, జాబ్స్ ఏపీఎం రాజు, ఏపీఓ కృష్ణమూర్తి, ఏపీ